imma™


# Eenadu

## We are achieving financial stability : CM

**Date: 01-11-2010 | Edition: Hyderabad | Page: 16 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 15**







'ఆర్థికభారత్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం రోశయ్య, కేంద్ర మంత్రి పురందేశ్వరి, రచయిత జె.ఎస్.శర్మ, జేపీ తదితరులు

# ఆర్థిక స్థిరత్వం సాధిస్తున్నాం: సీఎం

హైదరాబాద్, న్యూస్‌టుడే: ఆర్థిక సంక్షోభం ప్రభావం నుంచి త్వరగా కోలుకుంటున్నామని ముఖ్యమంత్రి కె.రోశయ్య అన్నారు. రాష్ట్రంలో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించే సూచికలు కనిపిస్తున్నాయని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తూ పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. బ్యాంకింగ్, ఫైనాన్స్‌రంగ నిపుణులు కె.నరసింహమూర్తి వ్యాసాల సంకలనం 'ఆర్థిక భారత్' పుస్తకాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. తెలుగు పత్రికలు, మీడియాలో ఆర్థిక విశ్లేషణలు చాలా తక్కువగా ఉంటున్నాయని ఈ సందర్భంగా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ్ మాట్లాడుతూ, గ్రామీణ-నగర ప్రాంతాల మధ్య, వ్యవసాయం-పరిశ్రమల రంగాల మధ్య ఎడం తగ్గించకపోతే దేశం ఆర్థికంగా ప్రగతి సాధ్యం కాదని విశ్లేషించారు. కేంద్ర మానవ వనరుల సహాయ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ, బ్యాంకుల సంప్రదాయ విధానమే భారత్‌ను ఆర్థిక సంక్షోభం నుంచి బయట పడేసిందని చెప్పారు. దేశంలో పొదుపు సంస్కృతిని పెంచాలని పుస్తక రచయిత నరసింహమూర్తి అన్నారు. ఖర్చు సంస్కృతి పెరిగిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో పనిచేసే సంస్కృతి తగ్గిపోతోందన్నారు. 2050 నాటికి ప్రపంచ ఆర్థిక రంగంలో రెండో స్థానంలో భారత్ ఉంటుందని టెలికం నియంత్రణ మండలి(ట్రాయ్) ఛైర్మన్ జేఎస్ శర్మ చెప్పారు. పుస్తకాన్ని విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

Eenadu

# We are achieving financial stability : CM

Date: 01-11-2010 | Edition: Hyderabad | Page: 16 | Source: Bureau | Clip size (cm): W: 8 H: 15



తాజ్‌కృష్ణ హోటల్‌లో ఆదివారం జరిగిన 'ఆర్థిక భారత్' ఈ బుక్ ఆవిష్కరణకు హాజరై.. చిన్నారులకు ఆటోగ్రాఫ్ ఇస్తున్న ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య

